TS-11-0036701

**మంచిమాట**

మంచి మనుషులు వీధి దీపాల లాంటివారు. వారివల్ల నడిచే దూరం తగ్గదు కానీ దారి అంతా వెలుతురు పరుచుకుంటుంది. అందువల్ల తేలికగా గమ్యాన్ని చేరగలుగుతాం.


# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155


తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 26 మంగళవారం, జనవరి 27, 2026 , పేజీలు - 12 వెల : 2/-





ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ

పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

**న్యూఢిల్లీ,జనవరి 26 :**దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన

సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు

26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ

ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత

గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్,జనవరి 26 :** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్



హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడిం చారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ మిగతా2లో...

## అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన

ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు

ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ,జనవరి 26 :** దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి మిగతా2లో...

## అమరావతిలో వేడుకలు అభినందనీయం

రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్




**అమరావతి,జనవరి 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర మిగతా2లో...

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

అదేబాటలో కాంగ్రెస్ పాలకులు: బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**హైదరాబాద్,జనవరి 26:** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తు న్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేడ్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేడ్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మిగతా2లో...




## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నాం

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

● బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు:

కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు




**హైదరాబాద్,జనవరి 26 :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమ వారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజక వర్గం లోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**

**హైదరాబాద్,జనవరి 26 :** స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంత మైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జివో సవరణ..
# సవరణ జీవో నెంబర్ 103 జారీ



**హైదరాబాద్,జనవరి 26 :** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

# ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

(మొదటి పేజీ తరువాయి)

వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చున్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సిద్దిపేట,జనవరి 26 :** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**● బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జనవరి 26 :** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



చర్చ:వైరా :వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్ర రాజశేఖర్ పిసిసి కార్యదర్శి మహిళలకు చీరల పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గురులింగం అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ధనవంతులు చేయాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినా. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం. ఇందిరమ్మ ఇళ్ల కూడా మహిళల కే ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఉన్న వివిధ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని. ఆయన అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని అందుకు మీ సహాయ సహకారాలు ఎన్నటికీ మర్చిపోలేనని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆసుపత్రిని వైరాకు తీసుకొచ్చానని. విద్యార్థిని విద్యార్థులు చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కూడా తీసుకొచ్చానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ప్రధాన సమస్యల సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి సుమారు 17 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ఒక వైర మున్సిపాలిటీ పరిధిలోనే 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. మీ తోబుట్టువుగా నన్ను ఆదరించి నన్ను అక్కున చేర్చుకున్నారని గెలిపించిన మీ రుణాన్ని తీర్చుకోలేనని మీ నమ్మకాన్ని వమ్ము చేయనని ఎమ్మెల్యే రామదాసు నాయక్ తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

● ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మాటూరుపేట బ్రాహ్మణపల్లి కాలనీలలో ప్రచార నిమిత్తం వెళ్లిన ఎమ్మెల్యే రాందాస్ నాయకులు స్థానిక మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి హుటాహుటిన రెండు రోజుల వ్యవధిలోనే నిర్మల్ జిల్లా నుండి వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందించే విధంగా చర్యలు చేపట్టారని మున్సిపల్ కమిషనర్ గురులింగం తెలిపారు. దీంతో చీరల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు.. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగా రావు.మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. మండల యూత్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ రాంపూడి రోశయ్య ధర్నా రా జ శేఖర్ మిట్టపల్లి నాగి కొప్పు రావూరి
శబరి గుంటి భవా ని. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. పాలేటి నరసింహారావు. వీర ంశెట్టి సీతారాములు. పెద్దప్రోలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి జిఎం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు







చర్చ, సత్తుపల్లి:సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కొత్త జి ఎం ఆఫీస్ లో అంగరంగ వైభవంగా జిఎం సత్తుపల్లి చింతల శ్రీనివాస్ చీఫ్ గెస్ట్ గా పాల్గొన్నారు. ఎస్ అండ్ పి సి సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తో పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్లో ఎన్.సిసి దమ్మపేట రెసిడె న్షియల్ విద్యార్థులు,కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీతో ముఖ్య అతిథిగా వందన స్వీకారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎం సత్తుపల్లి మాట్లాడుతూ కంపెనీలో సత్తుపల్లి ఏరియా ఉత్పత్తి మరియు రవాణాలో ప్రథమ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఇది మన అందరి సమిష్టి కృషితో సాధించామని అన్నారు. తదుపరి ఉత్తమ ఉద్యోగులుగా ఏరియాలో ఎన్ను కోబడిన వారిని సన్మానించడం జరిగింది . తర్వాత జరిగిన కల్చరల్ ప్రోగ్రామ్లో త్రివేణి హై స్కూల్ మదర్ థెరిసా హై స్కూల్ చైతన్య టెక్నో స్కూల్, ఎంపీపీ ఎస్ కిష్టారం ఎంపీపీ కిష్టారం హెచ్ డబ్ల్యు, ఎంపీపీ ఎస్ కిష్టారం అంబేద్కర్ నగర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బొల్లం శ్రీనివాస్, ఎస్ ఓ టు జిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మి , ఏరియా ఇంజనీర్ కె సోమశేఖర రావు , ప్రాజెక్ట్ ఆఫీసర్, కిష్టారం ఓసీ ఏఎల్ఎస్వి సునీల్ వర్మ , ప్రాజెక్టు ఇంజనీర్ జే వి ఆర్ ఓ సి డి శ్రీనివాసరావు , ప్రాజెక్టు ఇంజనీర్ కిష్టారం ఓసి జివి రావు, వైస్ ప్రెసిడెంట్ సి ఎం ఓ ఏ ఐ డి రమేష్ బాబు , జే వి ఆర్ ఓ సి మేనేజర్ బి రాజేశ్వరరావు , జి కళ్యాణ్ రామ్ , కిష్టారం ఓసి మేనేజర్ బి రామకృష్ణారావు, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటియుసి ఎస్ సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి బి కోటేశ్వరరావు, అధికారులు కార్మిక సంఘాల నాయకులు మరియు స్కూల్
విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చర్చ,జూలూరుపాడు:జూలూరుపాడు మండలంలోని సాయి ఎక్సెలెంట్ పాఠశాల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శారదా దేవి మాట్లా డుతూ ఆదాయ సంపాదన కోసం కార్పొరేట్ పాఠశాలను నెలకొల్పుతున్న ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, అదేవిదంగా గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠ శాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. ప్రస్తుతం మా యొక్క పాఠశా లలో గురుకుల కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకా శాన్ని కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు ఇంకా ముమ్ముందు మరెన్నో విజ యాలు సాధించి పాఠశాలకు మరియు మీ యొక్క తల్లిదం డ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కాంక్షించారు. పల్లె, పల్లెకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసేదానిలో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థ తో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు హుస్సేన్, శివకుమారి, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, నవీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, పద్మ, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి, శాంతమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యం



- జేబీపీ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

చర్చ, కొత్తగూడెం: భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే జేబీపీ లక్ష్యమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద,బస్టాండ్ సెంటర్, గాజులరాజంబస్తీ,మథురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక హక్కులు,ఆదేశిక సూత్రాలతో పాటు అందరూ సమానమే అని18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు
రాజ్యాంగం ద్వారా వచ్చిం దని,భిన్న భాషలు,భిన్న ప్రాంతాలు,భిన్న సంస్కృతులు,భిన్న మతాలు ఉన్న భారతదేశాన్ని ఒక త్రాటి మీదికి తీసుకువచ్చిన ఘనత భారత రాజ్యాంగానిదని ప్రతీ ఇంట్లో రాజ్యాంగం ఉండాలని,ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలన్నారు.జేబీపీ జిల్లా కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు వరకు అంబేద్కర్ చిత్రపటంతో, రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లిజిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,నాగుల రవికుమార్,
వినయ్, అల్లకొండ శరత్,
రాజు,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం ఎమ్మెల్యే రాందాస్ నాయక్

● గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
● క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



చర్చ:వైరా : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, గొప్ప విలువలను కాపాడుకుంటూ.. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ ఆదర్శ పాలనను సాగిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు పమ్మి అశోక్. పొదిల హరినాథ్. ఎడ్లపల్లి వీరయ్య. పనితీ సైదులు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత గుడిపూడి సురేష్ మాజి జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్. ఎస్సై పుప్పాల రామారావు. ఎస్సై పవన్ కుమార్. వీరంశెట్టి సీతారాములు. పనితి శ్రీను. సయ్యద్ అన్వర్ కొప్పు రావూరి శబరి రేచర్ల నాగేశ్వరరావు. భూక్య బిక్య పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ నగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



చర్చ, కొత్తగూడెం :సుభాష్ చంద్రబోస్ నగర్ (ఎస్ సీబీ నగర్) మెయిన్ రోడ్?లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ ఏఈ సునీత మేడం హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు..






చర్చ,బీమిని:బీమిని కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాకితం కావాలని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగం లోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బిసి ఓబీసీ కార్మికుల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నపం

**– అందించిన, సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ శెట్టి నాగేశ్వరరావు**



చర్చ, సింగరేణి:సింగరేణి కాలరీస్ బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అమీర్ శెట్టి నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో కేంద్ర కమిటీ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి కిషన్ రెడ్డి (అనరబుల్ యూనియన్ మినిస్టర్ ఫర్ కోల్ మైన్స్ ) ని సోమవారం కొత్తగూడెంలో కేంద్రమంత్రివర్యుల అధికారిక కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. బిసి అండ్ ఓబిసి కార్మికుల సమస్యలను వివరించడం జరిగినది ముఖ్యంగా బీసీ లైసన్ సెల్ ఆఫీస్ హెడ్ఆఫీస్ లో ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఏరియాలలో బిసి లైసెన్స్ ఆఫీసర్లను వెం టనే నియమించాలని, ప్రతి ఏరియా నందు బిసి ఒ ఓబిసి ఎంప్లాయిస్ కు సింగరేణి క్వార్టర్ ఆఫీసు కొరకు రోజువారి కార్య కమంలో వాడుకోవడానికి కేటాయించాలని, అలాగే జ్యోతిరావు పూలే జన్మదినంకు రూపాయలు ఒక లక్ష రూపాయలను ప్రతి ఏరియాకు కేటాయించి ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదినం జర పాలని, 12 సింగరేణి ఏరియాలలో జ్యోతిరావు పూలే విగ్ర హాన్ని జిఎం ఆఫీస్ నందు స్థాపించాలని మరియు ముఖ్యమైన అధికార స్థానములలో బీసీ అభ్యర్థులను దామాషా పద్ధతిలో నియమించాలని, అలాగే సింగరేణి యాజమాన్యం జరుపుతున్న అన్ని చర్చలలో కార్మికులకు సంబంధించిన విషయాలలో బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కూడా పాలుపంచుకునేటట్టు వారి యొక్క సజెషన్స్ చెప్పుకునే అవకాశం ఇవ్వాలని కోరడం జరిగినది. అలాగే అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ అన్నది వారి యొక్క జీతభత్యంలో ఒక భాగము కాబట్టి కోల్ ఇండియాలో అధికారులకు చెల్లించిన విధంగా సింగరేణిలో కూడా ఆర్థిక సంవత్సరం 2022బి23, 2023 బి24 మరియు 2024బి25 సంవత్సరంలకు పెండింగ్ లో ఉన్న పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పేమెంట్ పిఆర్ పి వెంటనే అధికారులకు చెల్లించాలని మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ నల్లపూరి రమేష్ జనరల్ సెక్రెటరీ శ్రీవెన్నం వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటరమణ ప్రకాష్, శ్రీ శ్రీ నరేంద్ర బాబు, శ్రీ హరీష్ శ్రవణ్ గౌడ్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు

# సీట్ల సర్దుబాటు జరగాల్సిందే

- మున్సిపల్ ఎన్నికలలో కలిసి పోటీ చేసేందుకు సిద్ధం

లేదంటే స్వతంత్రంగా పోటీ చేస్తాం

- స్పష్టం చేసిన సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి



చర్చ,గోదావరిఖని:రానున్న మున్సిపల్,కార్పోరేషన్ ఎన్నికలలో సీట్ల సర్దుబాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తో కలిసి పోటీ చేయనున్నట్లు సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని భాస్కరావు భవన్ లో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కలిసి పోటీ చేయడం ద్వారా ఫలితాలు సాధించామని అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో సైతం పోటీ చేసేందుకు తాము సంప్రదిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ చొరవ చూపాలని ఆయన కోరారు. సింగరేణి ప్రాంతంలో గుర్తింపు సంఘంగా ఉన్న తమ పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేస్తారని తెలిపారు. లేదంటే స్వతంత్రంగా బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, నగర కార్యదర్శి కే.కనకరాజ్ తో పాటు నగర సమితి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై,స్కూటీలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం





చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సైదాపూర్ ,చిగురు మామిడి మండలాల దివ్యాంగులకు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చేత దివ్యాంగులకు ఉపకరణాలు , ట్రై స్కూటీ లు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.

16 మంది దివ్యాంగులకు 15,12 000 విలువ గల 10 రెట్రోఫిటెడ్ మోటారైజ్డ్ ,4 బ్యాటరీ ఆపరేట్ వీల్ చైర్స్ ,ఒకటి మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్ ,1 టాబ్స్ పంపిణీ .

10 సంవత్సరాలుగా ఎదురు చూస్తుండగా ప్రజా పాలన ప్రభుత్వం లో దివ్యాంగులను గుర్తించి తమకు వాహనాలు అందించారని సంతోషాన్ని వ్యక్తం చేసిన దిగ్యాంగులు.

తమకు ఇచ్చిన ట్రై సైకిల్ వాహనాలు, బ్యాటరీ ట్రై సైకిల్ తో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఉపయోగ పడుతుందని ధీమా వ్యక్తం చేసిన దివ్యాంగులు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ , వైస్ చైర్మన్ రాజ్ కుమార్ , మాజీ జుఖిఎ చైర్మన్ తిరుపతి రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,సర్పంచ్ లు తదితర నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.తెలంగాణా ప్రజా పాలన ప్రభుత్వం లో దివ్యాంగులకు ఉప కారణాలు వాహనాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఇటీవల ముఖ్యమంత్రి గారు హైదరాబాద్ లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.దివ్యాంగులకు మోపెడ్ ,స్కూటీ, త్రివల్ వారికి ధైర్యాన్ని ఇచ్చే విధంగా ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది.నియోజకవర్గంలో అర్హత గల వారు ఉపకరణాలు అప్లై చేసుకోవాలి.ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఆలోచనలో ఉంది.అందరికీ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.దివ్యాంగులకు స్వంతంగా ఉపాధి చేసుకునే విధంగా ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.గత 10 సంవత్సరాలుగా వాళ్ళు ఈ ఉపకరణాల కోసం ఎదురు చూస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం లో వారికి ఉపకరణాలు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలుతీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఆర్ఐలు,సీఐలు,ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో విప్పలమడక పంచాయితీ ఆదర్శం

- నెల రోజుల్లోనే అనేక సేవా కార్యక్రమాలు
- మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు బేస్
- వైరా ఎస్ఐ పుష్పాల రామారావు



చర్చ:వైరా : మండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. విప్పలమడక గ్రామంలో మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో సుమారు లక్ష రూపా యలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్, వాటర్ ప్యూరిఫైయర్ లను సోమవారం ఎస్ఐ రామా రావు ప్రారంభించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.75 వేలతో ఇప్పటికే గ్రామంలో 100 వాట్స్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మన్నెం నాగేశ్వరరావు(పాలెం) జ్ఞాపకార్థం వారి కుమారులు పంచాయతీ కార్యాలయానికి 30 వేల రూపాయల కంప్యూటర్ ను, ఇమ్మడి పెద్ద వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 12 వేల రూపాయల విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను, వైరాకు చెందిన పురుగు మందుల వ్యాపారి కొప్పుల వెంకటఅప్పారావు 20వేల రూపాయలు సీసీ కెమె రాలను, వైరాకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పణితి సైదులు 20 వేలు రూపాయల విలువచేసే ఇన్వర్టర్ ను అందజ శారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సౌ కర్యాలను ఎస్సై రామారావు ప్రారంభించి ప్రసంగించారు. నెల రోజుల వ్యవధిలోనే రూ. 1.57 లక్షల రూపాయలతో ట్రస్ట్ ఆధ్వ ర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం అభినం దనీయమన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా గ్రామప ంచాయితీ కార్యాలయానికి సౌకర్యాలు కల్పించారని చెప్పారు. భవిష్యత్తులో మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తాయని ఆకాంక్షించారు. విప్పలమడక గ్రామ పంచాయితీ అభి వృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడా హేమి మా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్థమ్మ, మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్లు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ దేవభక్తిని అర్జున్ రావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు మేడా సూర్యనారాయణ, నాయకులు దేవభక్తిని సాంబశివరావు, గోసు కృష్ణయ్య, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివా సరావు, కాశీమాల సామేలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలపై ప్రెస్ అనే పదంపై అధికారులు చర్యలు చేపట్టాలి

- అర్హత ఉన్న జర్నలిస్టుల వాహనాలపై పోలిస్ ప్రెస్ స్టీక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి
- వైరా ఎస్సై కు జర్నలిస్టులు వినతి



చర్చ:వైరా :వాహనాలపై ఎవరు పడితే వారు ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకొని నిజమైన జర్నలిజానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకొని నిజమైన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని వైరా ఎస్సై పుష్పాల రామారావుకు మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు, ఐ ఎం పి ఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు, ఇటీవల కాలంలో వైరాలో విచ్చలవిడిగా వాహనాలపై ప్రెస్ అని రాసుకొని తిరుగుతున్నారని అలాంటి వాహనాలపై చర్యలు తీసుకోవాలన్నారు, అక్రీడేషన్ కలిగిన జర్నలిస్టుల వాహనాలకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు మంజూరు చేయాలని కోరారు ,ఇలా చేయడం వల్ల నకిలీ జర్నలిజానికి అడ్డుకట్ట వేయచ్చని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై పవన్ ,జర్నలిస్టులు సూతకాని ప్రేమ్ కుమార్, గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జునరావు, భుక్య శ్రీనివాసరావు, మెరుగు కృష్ణ, వెన్నపూస వీరా రెడ్డి, మామిళ్ళపల్లి విజయ్, సాయి కృష్ణ ,ధర్మపురి రవితేజ, సీతారాములు ,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ పార్లమెంటు కార్యాలయం గణతంత్ర వేడుకలు



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడు కలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినమని కృష్ణారెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు. నవభారత నిర్మాణం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ గణతంత్ర దినో త్సవం నాడు మన రాజ్యాంగ విలువలను స్మరిం చుకుంటూ, పాటిస్తూ ప్రధాని మోడీ నాయకత్వ సారధ్యంలో చేపట్టిన వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధాని మోడీ సారథ్యంలో భారతదేశము విశ్వ గురువుగా అవతరించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్ల మెంట్ కన్వీనర్ బోయి న్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు కళ్లెం వాసు దేవ రెడ్డి, దండు కొమరయ్య, దాడి సుధాకర్, తనకు సా యి, నవీన్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నైనిక



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రకృతి పరిరక్షణలో అందిస్తున్న విశేష సేవలకుగాను ప్రకృతి సేవకురాలు నైనిక రజువాకు 77వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రశంసాపత్రం అందజేశారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నైనికకు ప్రశంసాపత్రం అందచేసి అభినందించారు. ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, గ్రీన్ మోటర్ వెహికల్ గార్డెన్ రూపకర్త, 114వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక మొక్కలు నాటడం, మొక్కలను బహుమతిగా ఇవ్వడం వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ, స్టీల్ బాటిళ్ల వినియోగంపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు. నేడు మొక్కలు నాటకపోతే ఆక్సిజన్ కోసం రేపు మొక్కలను వీపున మోయాల్సి వస్తుందనే నినాదంతో పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తిరుమల కొండల్లో అలిపిరి మెట్ల మార్గం, సైన్స్ ఫెయిర్, పాల్వంచలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న సభలో సైతం నైనిక వినూత్న పర్యావరణ ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఇలాంటి పలు కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు నైనిక చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్? విద్యా చందన పాల్గొన్నారు.

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రా దేవి, సాదిక్ పాషా లకు ప్రసంసా పత్రాలు





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదాన్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా యస్పి రోహిత్ రాజు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2025 వ సంవత్సరంలో భాధ్యతయుత ఉద్యోగ, కర్తవ్య నిర్వహణలో చేసిన అవిరళ కృషికి గుర్తింపుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సబ్బాతి సుమిత్రా దేవి, మహమ్మద్ సాదిక్ పాషా లకు కలేక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ ఐ.ఏ.యస్. ప్రశంసా పత్రము అందజేశారు. 2021 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ లో సుమిత్రా దేవి, సాదిక్ పాషా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా చేసిన సేవలకు గుర్తింపు గా ప్రసంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తెలిపారు. మరింత భాధ్యతగా జిల్లా లో బాల్య వివాహాలు అరికట్టేందుకు, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు పని చేస్తామని సుమిత్రా దేవి, మహమ్మద్ సాదిక్ పాషా తెలిపారు.

## పేద విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేసిన హరీష్ రెడ్డి



చర్చ,గోదావరిఖని: గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల శ్రీనివాస్ (రెడియం శ్రీను) కుమారుడు రవి సుమన్ పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బిఏ హానర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్ లో విద్యనభ్యసిస్తున్నారు. విద్యలో భాగంగా ల్యాప్ టాప్ అవసరం ఉండగా తన చదువులో ల్యాప్ టాప్ లేక ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకున్న రామగుండము నియోజకవర్గం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రవి సుమన్ కు కేటీ రామన్న గారి చేతులమీదుగా ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా, నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్ల వివిధ వర్గాలకు చెందిన ఆపదలో ఉన్నవారికి అండగా వివిధ రకాలుగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక మంచి యువతకు ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అలాగే రవి సుమన్ మంచిగా చదువుకొని.. ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలువాలని.. ఇలాంటి పేదవారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచించారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నీం బాను, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించడమే కాసానికి నివాళి

**– కాసాని వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

చర్చ, కొత్తగూడెం:క్షేత్ర స్థాయిలో ప్రజా పోరాటాలు నిర్మించడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ జరిగింది. ముందుగా కాసాని చిత్ర పటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయితీగా చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పని చేసిన కాసాని నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అత్యంత నిరాడంబర జీవితం కమ్యూనిస్టు విలువలు పాటించిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు కాసాని అని కొనియాడారు. ఇళ్ల స్థలాల పోరాటం ద్వారా పదిహేనువేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ప్రజా పోరాట యోధుడని అన్నారు. ఈ పోరాటంలో జైలుకి సైతం వెళ్ళారని గుర్తుచేశారు. ప్రస్తుతం



పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం,దోపిడి లేని సమాజం కోసం పోరాటం చేయడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అనంతరం నివాళి అర్పిస్తూ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్ ఇఫ్టు జిల్లా నాయకులు సంజీవ్ సిపిఎం సీనియర్ నాయకులు కేహెచ్ ప్రసాద్ లు మాట్లాడారు.

**సిపిఎం లక్ష్మీదేవిపల్లి మాజీ మండల కార్యదర్శి యు నాగేశ్వరరావు మృతికి సంతాపం**

సిపిఎం లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శిగా పనిచేసిన ఉబ్బనపల్లి నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు వారి మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. మరణం తర్వాత కూడా తన తన దేహం సమాజానికి ఉపయోగపడాలని వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలకు తన దేహాన్ని అప్పగించిన నాగేశ్వరరావు జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. నాగేశ్వరావు మృతి సిపిఎంకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కే బ్రహ్మాచారి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిలకర పద్మ భూక్య రమేష్ గద్దల శ్రీను నాయకులు కాలంగి హరికృష్ణ ఎమ్మెస్ ప్రకాష్ రమేష్ బాబు జలాల్ బాలకృష్ణ రఘు నసూర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం







చర్చ,పాల్వంచ:పట్టణం నెహ్రూనగర్‌లోని నారాయణ పాఠశాలలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పూరేటి నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా 6వ తరగతి విద్యార్థిని రిషిక చేసిన యోగ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మిఠాయిల పంపిణీతో వేడుకలు ముగిశాయి.

## బెల్లంపల్లి లో వాడవాడలా మువ్వన్నెల జెండారెపరెపలు





చర్చ బెల్లంపల్లి : బెల్లంపల్లి పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం వాడవాడలా జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, సింగరేణి గనుల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా పతాకావిష్కరణ చేశారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి జే. ముఖేష్, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లౌడియా కృష్ణ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎ. రవి కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జే. సంపత్ రెడ్డి వేడుకలు నిర్వహించారు. టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డీవై సీఎంవో పాండు రంగాచారి, శాంతిఖని గని వద్ద మేనేజర్ విజయకుమార్ సిన్హా జెండా ఎగురవేశారు. బెల్లంపల్లి రూరల్ కార్యాలయం వద్ద సీఐ హనోక్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసరావు, టూ టౌన్ వద్ద ఎస్ ఐ కిరణ్ కుమార్, తాళ్ల గిరిజాల స్టేషన్ వద్ద ఎస్ఐ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు దేశభక్తిని చాటుకుంటూ గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకున్నారు.

# కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- బాబు రాజేంద్రప్రసాద్, బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మించబడ్డ భారత రాజ్యాంగం
- ఆ మహానేతల ఆలోచన విధానంతో గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ఫరుడ విల్లుతున్న భారత్
- చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్తో పాటు పలువురు నేతలు, పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. 1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవంగా అవతరించి నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆరోజు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా నేడు స్వాతంత్రం సిద్ధించిందన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని తెలిపారు. భారతదేశం నేడు అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశముగా, గణతంత్ర దేశంగా ఫరుడవిల్లుతున్నదంటే నాడు ఆ నాయకులు చేసిన ఆలోచన విధానం, చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహా నేతలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కర్ర సత్త ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళవారం,
జనవరి 27, 2026

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



## టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ, తెలంగాణ టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పరాయి పాలనను అంతమొందించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచితంగా పోరాడి రక్తాన్ని చిందించిన మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వమని తెలిపారు. ఈ విలువలను గౌరవించుకుంటూ మన హక్కులను అనుభవించడమే కాకుండా, బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి, పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో విశిష్ట గౌరవం దక్కించుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ని పూలగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఈ అవార్డు సాధ్యమైందని, అందరినీ అభినందించారు.కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగులసంఘం, ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

హైలైట్‌రాష్ట్రస్థాయిలో విశిష్ట అవార్డు అందుకున్న గౌరవ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ గారు కరీంనగర్ జిల్లాకు ఘన కీర్తి, ఖ్యాతి తీసుకువస్తున్నారని టీఎన్జీవోల అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. ప్రజాబంధు, దీన బంధు, సహృదయులు, గొప్ప మానవతావాది, బడుగు--బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా ఆమె సేవలు ఆదర్శనీయమని కొనియాడుతూ టీఎన్జీవోల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్నిఆవిష్కరించిన వెలిచాలం రాజేందర్ రావు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జనవరి 26 దేశ ప్రజలందరికీ గర్వకారణమైన పండుగ అని తెలిపారు.

ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడం, సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం, యువత ఉపాధి, మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రాధాన్యతలుగా కొనసాగుతున్నాయని చెప్పారు.

అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు కన్న కలలను సాకారం చేయాలంటే ప్రతి ఒక్కరూ దేశ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.

## ఘనంగా 77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చర్చ:- హుస్నాబాద్:**జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు

హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, భారత మాతా కీ జై నినాదాలతో మారుమోగింది. స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. మన దేశం యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో అగ్ర రాజ్యాంగా నిలిచింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకంటారు. రిపబ్లిక్ డే సందర్భంగా మన భారతదేశ రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ద్వారా యావత్ ప్రపంచానికి మన దేశం ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. దాదాపు 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్న భారతదేశం. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం పొందింది. డా.బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ కమిటీ రూపొందించిన 1950 జనవరి 26న భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం. భారత రాజ్యాంగం మానవ విలువలు ప్రజాస్వామ్య విలువలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఒక పౌరుడికి ఉండాల్సిన హక్కులు బాధ్యతలను రాజ్యాంగం గుర్తు చేస్తుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, అశాడపు శ్రీనివాస్,పూదరి కిష్టయ్య , ఇటిక్యాల కుమారస్వామి, బీజేపీ నాయకురాలు లకవత్ శారద, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, కాంసాని లక్ష్మణ్, కోంకటి కిషోర్, దొంతరబోయిన సాంబరాజు, వొద్దిరాల అశోక్, అయిలేని శ్రీనివాస్ రెడ్డి, మోర రమేష్, భూక్యా నవీన్ నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన గగనతలంలోరెపరెపలాడిన జాతీయ మువ్వన్నెల జెండా







**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలుచోట్ల జాతీయ జెండాను ఎమ్మెల్యే మట్టా రాగమయి ఎగురవేశారు.

మొదటగా సత్తుపల్లి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేసిన తరువాత సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి చిన్నారుల మధ్య 100 అడుగుల ఎత్తులో 30 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవు గల త్రివర్ణ పతాకాన్ని క్రేన్ సహాయంతో ఎగరవేసిన అనంతరం క్యాంపు కార్యాలయంలో కూడా జాతీయ జెండాను ఎగరవేశారు ఎమ్మెల్యే మట్టా రాగమయి... అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి - మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు తమ పెళ్లి రోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచారు.

## గొప్ప దేశంగా మార్చే బాధ్యత మన అందరిది హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరగాలి

- సత్తుపల్లి ఎంవీఐ రాజశేఖర్
- విశ్వశాంతి లో గణతంత్ర వేడుకలు





**చర్చ, సత్తుపల్లి:**భారత దేశాన్ని ప్రపంచంలోనే గొప్ప దేశంగా మార్చే బాధ్యత మనందరిదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు.సోమవారం విశ్వశాంతి స్కూల్ లో జరిగిన 77 వ గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం గొప్పతనం తెలిపేలా నిర్వహించిన పాటలు, డాన్సులు, ఉపన్యాస, వేషధారణ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు.రోడ్డు భద్రత వివరించారు.నేటి మన విలువలే రేపటి భవిష్యత్.

విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు మనం పెంచుకునే విలువలే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తా యని అన్నారు. రాజ్యాంగం నుంచి నేర్చుకోవలసింది హక్కులు మాత్రమే కాదు బాధ్యతలు కూడా.

మంచి పౌరులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, బాధ్యత, దేశం పట్ల గౌరవం అవసరమన్నారు.

## జిల్లా కోర్టులో మువ్వన్నెల రెపరెపలు





**కొత్తగూడెం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ సరిత, న్యాయమూర్తులు ఎం . రాజేందర్, కే కిరణ్, కే .కవిత, ఏ. సుచరిత, బి.రవికుమార్,వి. వినయ్ కుమార్, ఏ.పి.పి. పివిడి లక్ష్మి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జి.గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగశీ మాధవరావు, కె. రమేష్, సాదిక్ పాషా, ఏ. పార్వతి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చర్చ:- హుస్నాబాద్:**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,
జనవరి 27, 2026



# డాక్టర్ దయాల్ కు ఘన సన్మానం



**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:**కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గత ఆగస్టు వరకు అత్యంత సమర్ధవంతంగా, నిజాయితీగా, ఖచ్చితంగా తన విధులను నిర్వహించి మండల విద్యాశాఖకు రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు సాధించి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితరాణా గారిచే ప్రత్యేకంగా గుర్తించబడిన డాక్టర్ ప్రభు దయాల్ ను రిపబ్లిక్ డే సందర్భంగా సెయింట్ ఆండ్రూస్ చర్చి చైర్మన్ రేవ అభిజిత్ మరియు డోర్నకల్ డయాసిస్ విద్యాశాఖ కార్యదర్శి రత్నరాజులు ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖను సరైన గాడిలో ఉంచుతూ, బీద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపును సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆండ్రూస్ చర్చి సంఘ పెద్దలు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆలయంలో విశేష పూజలు



**చర్చ:- హుస్నాబాద్ :**దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ టౌన్ సోమవారం ఉదయం భీష్మాష్టమి సందర్భంగా మాన్యశ్రీ పొన్నం మంజుల ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి విశేష పూజలు పంచామృత అభిషేకం కుంకుమ పూజ చండి సహిత రాజా శ్యామల పూజ మరియు నవగ్రహ దుర్గ రుద్ర హోమము పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాచనము నిర్వహించడం జరిగింది అనంతరం భక్తులకు మహా అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ కొత్తకొండ దేవస్థానం అర్చకులు తాడికొండ వినయ్ శర్మ కొండూరి శశాంక్ భరద్వాజ్ ఊటూరి శివ శర్మ టంగుటూరి మణిశర్మ పందిళ్ళ అభిలాష్ శర్మ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొనడం జరిగింది శ్రీ అమ్మవారి సేవలో పి కిషన్ రావు కార్యనిర్వహణాధికారి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం.

# ఉత్తమ సేవకు ప్రతిభా పురస్కారం



**చర్చ:- అక్కన్నపేట:**ఉత్తమ పశు వైద్య సహాయకుడిగా ఉమా నాయక్ ఎంపిక
గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ప్రశంసా పత్రం అందించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి
హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గౌరవెల్లి పశువైద్యశాలలో పనిచేస్తున్న పశు వైద్య సహాయకులు లావుడ్య ఉమా నాయక్ ను పశుసంవర్ధక శాఖ నుండి ఉత్తమ పశువైద్య సహాయ వైద్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా లావుడ్య ఉమా నాయక్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఉమా నాయక్ మాట్లాడుతూ ఉత్తమ సేవకు ప్రతిభ పురస్కారం లభించడం ఎంతో సంతోషంగా ఉందని హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి నుండి పశుసంవర్ధక శాఖలో నన్ను ఎంపిక చేయడం చాలా ఆనందకరమైనటువంటి విషయమని ఆయన అన్నారు.పశు వైద్యశాలలో నా సేవను ప్రభుత్వం గుర్తించినందుకు, కృతజ్ఞతుడై ఉంటానని ఆయన అన్నారు.

# "తొలి క్రాంతి" దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేరాగమయి



**చర్చ, సత్తుపల్లి:**సత్తుపల్లి పట్టణం లో భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ సత్తుపల్లి అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు, తరువాత ప్రముఖ తొలిక్రాంతి దిన పత్రికకు సంబందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా ఉంటూ మంచి వార్తా కదనాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా , చల్లగుండ్ల నరసింహారావు, ఐ శ్రీను, సామెల్, గోళ్లమూడి మధు బాబు,యోబు, మట్టా చెన్నారావు మున్సిపల్ కమిషనర్ నర్సింహా రావు మరియు సిబ్బంది. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు

- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య ఆవేదన



**చర్చ:వైరా :**రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్రంలోని 33 జిల్లాలలో శాఖలు కలిగి లక్ష్యా 50వేల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి నెలలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య తెలిపారు.ఖమ్మం జిల్లా వైరా లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన డివిజన్ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకపోవడం కనీసం ఆరోగ్య కార్డులు అన్ని ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా గత నెలలో ఉత్తర్వులు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ప్రతినెల పెన్షన్ తప్ప ఇతర ప్రయోజనాలను విడుదల చేయకపోవడం ఉన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాలను పాటించకపోవడం సంఘం చేస్తున్న ఆందోళన పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పట్ల పెన్షనర్లు తీవ్ర నిరాశతో ఆవేదనతో ఉన్నారని దాని ప్రభావం ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో తప్పక పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులను ఆహ్వానించి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రిటైర్డ్ ఉద్యోగుల పట్ల తీవ్ర వ్యతిరేకంగా ఉందని 2026 జనవరి నుండి పెన్షనరీ ప్రయోజనాలను మార్పు లేకుండా కేవలం గతంలో తీసుకున్న పెన్షన్ మాత్రమే ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వ విధానం కూడా సరికాదని పెన్షనర్ల మధ్య విభజన తేవద్దని ఇప్పటికే ప్రతి పెన్షనరు 30 సంవత్సరములు పైగా ప్రభుత్వాలకు సేవ చేసి ఉన్నారని దాన్ని మర్చిపోకుండా పెన్షనర్లకు రావలసిన రాయితీలను క్రమం తప్ప కుండా విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాంబాబు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రావు పి సాంబశివరావు వైరా మండల శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావుకార్యదర్శి జయశంకర్ ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు ఎన్ పెంటయ్య
ఖమ్మం నగర శాఖ కార్యదర్శి
సత్యనారాయణ, జీవీ కృష్ణారావు
పొన్నం నరసింహారావు కొంగర నాగేశ్వరరావు వంగర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షి ంచారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.కలెక్టరేట్లో.. కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగుర వేసిన మంత్రి పొన్నం

**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో స్థానిక నేతలు ప్రజలతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం నెహ్రూ విగ్రహం ,గాంధీ విగ్రహం , మున్సిపల్ కార్యాలయం వద్ద



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.
మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహనీయులకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఫలాలు భవిష్యత్ తరాలకు అందించే విధంగా , రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు,
ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞా చేపించారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఫజుల్ రెహమాన్ కు సంతాప సభ

**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ - స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత ఫజుల్ రహ్మాన్ యాదిలో సంతాప సభ.ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభా కర్.పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగ మూర్తి,ప్రముఖ కవి రచయిత అన్నవరం దేవేందర్, హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుపతి , ప్రధాన కార్యదర్శి చల్లా రాజు , స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ ఫజుల్ రహమాన్ కుమారుడు జర్నలిస్ట్ బాబా,ఇతర జర్నలిస్ట్ లుసీనియర్ జర్నలిస్ట్ ఫజుల్ రెహమాన్ గారికి నివాళులు అర్పిస్తున్న.వారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్న.నేను విద్యార్థి నాయకుడిగా అంబటి అధ్యక్షుడిగా హుస్నాబాద్ వచ్చినప్పుడు పలు అంశాలపై వారితో చర్చించేవాళ్ళం.ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు నిమ్స్ ఆసుపత్రి డాక్టర్స్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరాను.కానీ ఆయన క్యాన్సర్ సంబంధిత వ్యాధి తో మన నుండి దూరవయ్యారు.ఫజుల్ రెహమాన్ లాంటి వారు



ఇంకెవరు క్యాన్సర్ బారిన పడకుండా ప్లాస్టిక్ వాడకుండా స్ఫూర్తి సంఘం అవగాహన కల్పించాలి.ప్లాస్టిక్ వాడకుండా ఉండడానికి హుస్నాబాద్ నియోజకవర్గంలో 280 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.జర్నలిస్ట్ గా కష్టతరమైన జీవితం అనుభవించారు.. ఆయన హుస్నాబాద్ ప్రాంతంలో కష్టపడి ఆయన హుస్నాబాద్ పబ్లిక్ స్కూల్ స్థాపించారు.ఆయనతో నాకు అవినవ భావ సంబంధం ఉంది.. వారితో చాలా అంశాలపై చర్చించేవాళ్ళం.వారు చూపించే మార్గములో సమాజంలో మంచి పేరు తెచ్చుకునే మార్గంలో సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలిహుస్నాబాద్ ప్రెస్ క్లబ్ వారు ఫజుల్ రెహమాన్ పేరు మీద ఒక అవార్డు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్న.బెస్ట్ జర్నలిస్ట్ గా ఆయన స్మారక అవార్డు ఇవ్వాలి..దానికి సంబంధించిన అమౌంట్ ఫిక్స్ డిపాజిట్ చేస్తా.అన్నవరం దేవేందర్ ,రవిచంద్ర సీనియర్ జర్నలిస్ట్ లు అవార్డు ను ముందుకు తీసుకోవాలి.ఆయన విద్యకు ప్రాధాన్యత ఇచ్చేవారు ఆ మార్గంలోనే
ప్రతిష్ఠాత్మకమైన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శంకుస్థాపన చేసుకున్నాం.. భవనాల నిర్మాణం కూడా జరుగుతుంది. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది..పీజీ కాలేజీ వస్తుంది.

# మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

- ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం..సుఖమయ దర్శనం
- ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి
- మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రేత్యేక ఏర్పాట్లు చేయండి
- ప్రజా రవాణాలో ఆర్టీసీ పాత్ర కీలకంగా ఉండాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఘనంగా మేడారం ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం








**చర్చ,కొత్తగూడెం:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. స్థానిక బస్టాండులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలివెళ్తారని, వారి సౌకర్యార్థం బస్టాండ్‌లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్ రావు, కె మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మీనారాయణ, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వెళ్లే భక్తులకు బెల్లంపల్లి నుండి 7౨ ప్రత్యేక బస్సులు

- జాతర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి
- మహిళలకు ఉచిత ప్రయాణం.. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపు





**చర్చ బెల్లంపల్లి:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ . సోమవారం బెల్లంపల్లి కొత్త బస్టాండ్ ఆవరణలో మేడారానికి వెళ్లే ప్రత్యేక బస్సు లను, సబ్ కలెక్టర్ మనోజ్, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కె.వి. రాజశేఖర్ తో కలిసి గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా రూ. 520 వెచ్చించి మేడారం టికెట్ తీసుకుని బస్సులో ప్రయాణించి భక్తులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం జాతరకు వెళ్లే మహిళా భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బెల్లంపల్లి నుండి మేడారానికి టికెట్ ధర పెద్దలకు రూ. 520, పిల్లలకు రూ. 300గా ఖరారు చేసినట్లు వెల్లడించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిరంతరంగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని, సురక్షితమైన ఆర్టీసీ ప్రయాణాన్ని ఎంచుకోవాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, , మహిళా కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ రొడ్డ శారద, సీనియర్ నాయకులు చిలుముల శంకర్, నెల్లి రమేష్, రేగుంట రాజలింగు, కటకం సతీష్, తొంగల మల్లేష్, రామగిరి శ్రీనివాస్, డీకే రాయలింగు, పీక లక్ష్మణ్, ఎస్కే అప్సర్, జక్కుల శ్రీధర్, సిల్వేరు సత్యనారాయణ, సోగాల రవి, భోగ శ్రావణ్, రాజేష్, నిచ్చకోల వంశీ, కాసర్ల యాదగిరి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్త లు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**చర్చ, సత్తుపల్లి:** బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణోతు విజయ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా అవతరించిందని, ఏ దేశానికి తలవంచకుండా ఎవరికి తలవంచకుండా తనను తాను పరిపాలించుకుంటూ ఉందన్నారు. ఈ సందర్భంగా యావత్తు దేశం ఊరు,వాడల గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటుదని అన్నారు. విదేశీయుల పాలనలో సుమారు 1200 సంవత్సరాలు దేశం లూటీ చేయబడిందని, సంపద అంతా విదేశాలకు ధారాదత్తం అయిందన్నారు. స్వతంత్రానంతరం దేశం అభివృద్ధి పదంలో నడవడం ప్రారంభించిందన్నారు.ప్రస్తుతం నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని , భారతదేశం ఆర్థిక రంగంలో, టెక్నాలజీ రంగంలో, అంతరిక్ష రంగంలో అత్యద్భుతమైన అభివృద్ధి సాధిస్తుందని,అంతేకాకుండా దేశంలో ఉన్న పేదవారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ దేశం ముందుకెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆచంట నాగస్వామి, సత్తుపల్లి పట్టణ ప్రబారి పడగల మధుసూదన్ రావు, మాజీ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎస్కే రహమతుల్లా, సత్తుపల్లి మండలాధ్యక్షులు సాలి శివకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ, పట్టణ కార్యదర్శి కార్తీక్ యాదవ్, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం , చీకటి వసంతరావు, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , మెరుగు శేషగిరిరావు, డాక్టర్ పెద్దిరాజు , సందీప్ ,మహిళా మోర్చా నాయకులు దుర్గారాణి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

- ప్రజాస్వామ్య విలువల కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





**చర్చ, కొత్తగూడెం:** రాజ్యంగా పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ, ప్రజాసంఘాలు, పంచాయతీ పాలకవర్గా, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కార్మికుల అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు,
నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి, కైసర్, మిర్యాల
రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చర్చ, సత్తుపల్లి:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని అడపా సత్యనారాయణ వీధిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సత్తుపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు వినుకొండ రమేష్ జాతీయ పతాకావిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోట్రూ రామారావు తిమ్మిడి రాంబాబు మల్లూరు మోహన్ పలగాని రమ్య చల్లగుండ్ల అప్పారావు ఉండవల్లి శ్రీకాంత్ కొంగల చెన్నకేశవ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# మార్వాడి యువ మంచ్ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**చర్చ బెల్లంపల్లి:** మేడారం జాతర భక్తుల సౌకర్యార్థం బెల్లంపల్లి పట్టణం లోని కొత్త బస్టాండ్ లో మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ సేవ కోసం మార్వాడి యువ మంచ్ ఎంతో పని చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా మార్వాడి యువ మంచ్ అధ్యక్షుడు కృష్ణకాంత్ సోని మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో తమ సంఘం అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజల కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్,ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వి రాజశేఖర్,ఏ సీ పీ రవికుమార్, మార్వాడి యువ మంచ్ సెక్రటరీ బాల ప్రసాద్ మారు,ఉపాధ్యక్షులు అరవింద్ అగర్వాల్, కోశాధికారి కమల్ లహోటి, జాయింట్ సెక్రెటరీ విజయ్ లహోటి, చంద్రకాంత్ తోష్నివాల్, మార్వాడి యువ మంచ్ బెల్లంపల్లి శాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చర్చ, కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ 14వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం ప్రాంతంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచ దేశాలన్నింటిలో అత్యుత్తమ రాజ్యాంగం కలిగిన దేశమని అన్నారు. వివిధ కులాలు, మతాలు, భిన్న సంస్కృతులు కలిగిన ప్రజలంతా ఒక్కటిగా జీవించేందుకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడు గౌరవించాల్సిన గొప్ప గ్రంథమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల చిన్నారులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాజ్యాంగ ఔన్నత్యాన్ని చాటి చెప్పే ప్రసంగాలు చేయగా, దేశభక్తి గీతాలతో సభను అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు నసరత్, శిరీషా, విజయలక్ష్మీ, నాజీయా, నీలా, సరస్వతీ, అనితా, జేఫీషా, సల్మా, సుహాన తదితరులు పాల్గొన్నారు.

# రామవరం జామియా మసీద్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**చర్చ, సుజాతానగర్ :** రామవరం జామియా మసీద్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామవరం ప్రముఖ వస్త్ర వ్యాపారి సయ్యద్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగురవేసి, హాజరైన వారికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ నజీర్ యువతను ఉద్దేశించి ఒక కవిత ద్వారా సందేశం అందించారు. యువత మేలుకొని మతసామరస్యాన్ని కాపాడాలని, పరమత సహనంతో మెలగాలని సూచించారు. కుల, మత, జాతి విభేదాలను విడిచిపెట్టి ఏకతాటిపై నిలిచి దేశ పురోగతికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.అనంతరం శ్రీశ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్, నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న సయ్యద్ అబ్దుల్ నజీర్ గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జామియా మసీద్ సదర్ కమిటీ సభ్యులు హుస్సేన్, సలీం, మునవర్, గర్ల్స్, రాహుల్ బాబా తదితరులు పాల్గొని, సయ్యద్ అబ్దుల్ నజీర్ ని అభినం దిం చారు. పలువురు పురప్రముఖులు కూడా ఈ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బుల్లెట్‌కు ఎదురెళ్లి 'శౌర్యం' చూపిన వెంట్‌రెడ్డి – పతకంతో సత్కరించిన కేంద్రం

హైదరాబాద్; విధి నిర్వహణలో ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన మర్రి వెంటక్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం శౌర్య పతకాన్ని ప్రకటించింది. తెలంగాణకు దక్కిన శౌర్యపతకం ఇదొక్కటే కావడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమత్రిత్వ శాఖ ఆదివారం దేశవ్యాప్తంగా పోలీసు, జైళ్ల శాఖ, అగ్నిమాపక శాఖలతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులకు, సిబ్బందికి పతకాలను ప్రకటించింది. తెలంగాణకు చెందిన మొత్తం 23 మందిని పతకాలు వరించాయి. పోలీస్ విభాగానికి చెందిన ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు దక్కాయి. ఉత్తమ సేవా పతకాలు పొందిన వారిలో 12 మంది పోలీసులు, ముగ్గురు అగ్ని మాపక, ఇద్దరు జైళ్ల శాఖ సిబ్బందితో పాటు ముగ్గురు హోంగార్డులు ఉన్నారు.శౌర్య పతకం : మర్రి వెంకట్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, సైబరాబాద్‌రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం : మంద జీఎస్ ప్రకాశ్‌రావు, అదనపు ఎస్పీ, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ, అను దామోదర్‌రెడ్డి, ఎస్సై, సీఐ విభాగం ఉత్తమ సేవాపతకం : పోలీసు విభాగం బడుగుల సమితి, ఐజీ, ఎస్సైబీ; పగుంట వెంకట రాములు, కమాండెంట్, టీజీఎస్పీ 13వ బెటాలియన్, మంచిర్యాల; మొగిలిచర్ల శంకర్‌రెడ్డి, డీఎస్పీ, సీఐడీ; అట్లూరి భానుమూర్తి, సీనియర్ కమాండెంట్, టీజీఎస్పీ 8వ బెటాలియన్ కొండాపూర్; కేవీఎం ప్రసాద్,ఏసీపీ, సైబర్ క్రైమ్స్, హైదరాబాద్; సి.వంశీమోహన్‌రెడ్డి, డీఎస్పీ, పోలీస్? కంప్యూటర్ సర్వీసెస్; తుమ్మల లక్ష్మి, డీఎస్పీ, పీటీసీ,



అంబర్‌పేట; బుర్ర ఎల్లయ్య, ఎస్సై, వేములవాడ; వి.పురుషోత్తం రెడ్డి, ఆర్ఐ, టీజీఎస్పీ, 5వ బెటాలియన్, ములుగు; సయ్యద్ అబ్దుల్ కరీం, ఎస్సై, సీఐ సెల్?; బొడ్డు ఆనందం, ఏఎస్సై, పెద్దపల్లి; పైలి మనోహర్, హెడ్‌కానిస్టేబుల్, ఎస్పీఎఫ్‌అగ్ని మాపకశాఖ : సింఘువేరి రాజేంద్ర, లీడింగ్ ఫేర్ ఫైటర్ ; హనుమంతరావు గౌతి, లీడింగ్ ఫైర్ ఫైటర్; రవీందర్ కొలాపురి, లీడింగ్ ఫైర్ ఫైటర్‌హోంగార్డులు: రవి మసరాం, గ్రేహౌండ్స్; జంగయ్య పిట్టకల, గ్రేహౌండ్స్; రేణుక బుర్రనోళ్ల, గ్రేహౌండ్స్. జైళ్లశాఖ : సుధాకర్‌రెడ్డి మూలగుండ్ల, డిప్యూటీ జైలర్; అశోక్ కుమార్ కురిమిండ్ల, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్.కాగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ, ధైర్యసాహసాలు ప్రదర్శించిన భాగ్యనగరానికి చెందిన ఇద్దరు పోలీసులకు కేంద్ర ప్రభుత్వ పతకాలు వరించాయి.వెంకట్‌రెడ్డి : 2003 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. క్రైమ్? విభాగంలో పని చేస్తున్న ఈయన ఓ దొంగతనం కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించారు. గత ఫిబ్రవరిలో గచ్చిబౌలిలోని ప్రిజం పబ్బులో పేరుమోసిన దొంగ బత్తుల ప్రభాకర్‌ను పట్టుకోవడానికి వెళ్లగా, తన దగ్గరున్న దేశవాళీ తుపాకీతో వెంకట్‌రెడ్డిపై కాల్పులు జరిపాడు. తన కాలి నుంచి బులెట్ దూసుకెళ్లినా పట్టువదలకుండా వెంకటరెడ్డి దొంగను పట్టుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పురస్కారానికి ఎంపిక చేసింది.కేవీఎం ప్రసాద్ : తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. అనేక కేసుల్లో కీలకంగా వ్యవహరించారు. ఏపీ మహేశ్ బ్యాంకు, కాల్‌సెంటర్ ద్వారా అమెరికన్లను మోసగించడం, పేమెంట్ గేట్‌వే హ్యాకింగ్ వంటి కేసుల్ని ఛేదించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో రెండుసార్లు అవార్డులు గెలుచుకున్నారు. ఈ అవార్డుతో పాటు ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో ఎనలేని సేవ చేసిన వారికి పద్మ అవార్డులు వరిస్తాయి. ఈ నేపథ్యంలో విభిన్న రంగాల్లో తెలుగు వారు చేస్తున్న విశేష కృషికి కూడా కేంద్ర ప్రభుత్వం పట్టం కట్టింది. వివిధ రంగాల్లో దేశానికి విశేష సేవలందించిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు ఉన్నారు. తెలంగాణ నుంచి ఏడుగురిని పద్మశ్రీ అవార్డులతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది.

# నిజామాబాద్ ఘటన అత్యంత దురదృష్టకరం చట్టప్రకారం శిక్ష తప్పదు

హైదరాబాద్, జనవరి 26: నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం పరామర్శించారు. సౌమ్యపై దాడి దురదృష్టకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంగా



పెట్టుకున్నామని తెలిపారు. ఎక్సైజ్, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు మంత్రి.ఈ క్రమంలోనే నిజామాబాద్?లో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని రాజ నర్సింహ అన్నారు. ఇందులు కారకులైన ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగైనప్పటికీ.. ఇంకా ఆమె కండీషన్ క్రిటికల్‌గానే ఉందని తెలిపారు. నిమ్స్?లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం, సౌమ్యకు అత్యాధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సౌమ్య సంపూర్ణంగా కోలుకుటుందని ఆశిస్తున్నామన్నారు. ఆమె కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. విధి నిర్వాహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. నిందితులపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదు చేయించామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నిమ్స్?లో సౌమ్యను పరామర్శించిన మంత్రికి ఆమె ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, వైద్యులు వివరించారు.

# ప్రజల విశ్వాసమే మా బలం వారి భద్రతకే తొలి ప్రాధాన్యం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, జనవరి 26: 77వ గణతంత్ర దినోత్సవం(77) సందర్భంగా నగర పోలీస్ కమిషనర్(సీపీ) సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా ప్లేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.బాధితులకు మొదటి ప్రాధాన్యం..హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే



వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు.నేరాల నివారణే లక్ష్యంగా. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపార. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణే లక్ష్యంగా అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని సీపీ తెలిపారు.చట్టం అందరికీ సమానమే. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్?కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమాన మని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

# ఆ స్కామ్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్న బీఆర్ఎస్


హైదరాబాద్, జనవరి 26 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో మంగళవారం లోక్ భవన్‌కు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీఆర్ఎస్ నేతలు కలిసి సింగరేణి కుంభకోణంపై వివరాలు అందజే యనున్నారు. సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,



ఇతర మంత్రుల పాత్రపై ఫిర్యాదు చేయనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ హై కమాండ్ ఓ ప్రకటన విడుదల చేశారు.వారి లూటీకి సంబంధించి సాక్ష్యాధారాలతో కూడిన నివేదిక ఇవ్వను న్నారు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని.. ముఖ్యంగా సింగరే ణి సంస్థలో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని యథేచ్ఛగా లూటీ చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను బీఆర్ఎస్ నేతలు కోరనున్నారు. సింగరేణి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో జరిగిన ఈ భారీ కుంభకోణంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు వారి కుటుంబ సభ్యులు, ఉప ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు నేరుగా భాగస్వాములయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు గుప్పించారు. ఈ వ్యవహారంపై రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్ర సంపదను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, ఇంతటి భారీ స్కామ్‌లో భాగస్వాములైన సీఎం రేవంత్, ఇతర మంత్రులకు పదవిలో కొనసాగే నైతిక, రాజ్యాంగ పరమైన హక్కు లేదని స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని గవర్నర్‌కు తెలియజేయాలని నిర్ణయించుకున్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపు లేఖ పంపిన వ్యక్తి ఎవరు

హైదరాబాద్ : హైదరాబాద్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి ప్రాణ హాని తలపెడుతూ బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. గతంలో పలుమార్లు విదేశీ నంబర్ల నుండి ఇంటర్నెట్ కాల్స్ ద్వారా హెచ్చరికలు అందుకున్న రాజాసిం గ్‌కు.. ఈసారి ఏకంగా ఆయన నివాసానికే ఒక లేఖ అందడం భద్రతా వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఆదివారం సాయం త్రం అందిన ఈ లేఖలో 'అబ్దుల్ హఫీజ్' అనే వ్యక్తి పేరు ఉన్నట్లు సమాచారం. అందులోని సారాంశం అత్యంత వివాదాస్పదంగా, తీవ్రస్థాయిలో హెచ్చరికలతో కూడి ఉన్నట్లు తెలుస్తోంది.ఈ లేఖలో సదరు వ్యక్తి పోలీసు యంత్రాంగానికి బహిరంగ సవాల్ విసిరినట్లు సమాచారం. పోలీసులు తనను గుర్తించలేరని అంతు చూస్తామంటా, రాజాసింగ్‌కు రక్షణగా ఉన్న భద్రతా దళాలు కూడా తనను ఏమీ చేయలేవని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. గతంలో ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు పోలీసులు ట్రేస్



చేయడం ద్వారా దర్యాప్తు చేసేవారు. కానీ, ఇప్పుడు నేరుగా ఇంటికే లేఖ పంపడం అంటే నిందితుడు ఎమ్మెల్యే కదలికలపై, ఆయన నివాస ప్రాంతంపై పూర్తి నిఘా ఉంచాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది భద్రతా పరమైన వైఫల్యమా లేక కావాలని ఎవరైనా భయాందోళనలు సృష్టించేందుకు ఇలా చేశారా? అనే కోణంలో చర్చ జరుగుతోంది.ఈ ఘటనపై రాజాసింగ్ అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం రాజాసింగ్‌కు భద్రత పెంచాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ లేఖపై ఎమ్మెల్యే కార్యాలయం అధికారికంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైంది. సదరు లేఖను స్వాధీనం చేసుకుని, దానిపై ఉన్న చేతిరాత, పోస్టల్ స్టాంపుల ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.హైదరాబాద్ వంటి నగరంలో ఒక ప్రజాప్రతినిధికి ఇలాంటి లేఖలు రావడం సాధారణ విషయం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నిఘా వర్గాలు ఇప్పటికే ఈ లేఖ వెనుక ఉన్న మూలాలను వెతికే పనిలో పడ్డాయి. పాతబస్తీలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు రాజాసింగ్ నివాసం వద్ద భద్రతను మరింత కఠినతరం చేశారు

# వారికి చేయూత ఉచితంగా స్కూటర్లు, ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి పొన్నం

హుస్నాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్ మార్కెట్ యార్డు వేదికగా సైదాపూర్, చిగురుమామిడి మండలాలకు చెందిన దివ్యాంగులకు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో వివిధ రకాల సహాయక ఉపకరణాలను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 16 మంది అర్హులైన దివ్యాంగులకు సుమారు



15,12,000 రూపాయల విలువైన పరికరాలను అందజేశారు. ఇందులో భాగంగా 10 రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాలు (స్కూటీలు), 4 బ్యాటరీతో నడిచే వీల్ చైర్స్, ఒక మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, విద్యార్థుల కోసం ఒక టాబ్లెట్ పంపిణీ చేశారు. గత పదేళ్లుగా ఈ పరికరాల కోసం ఎదురుచూస్తున్న తమను గుర్తించి.. ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అందిన ఈ వాహనాలు కేవలం ప్రయాణానికే కాకుండా, స్వయం ఉపాధి పొందేందుకు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో దోహదప డతాయని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్?లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని.. దాని కొనసాగింపుగా నియోజకవర్గ స్థాయిలో పంపిణీ చేపడుతున్నామని చెప్పారు. గత పాలనలో దివ్యాంగుల మొర ఆలకించేవారు లేరని.. కానీ తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకు ంటుందని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులందరూ ఆన్?లైన్ ద్వారా దరఖ ాస్తు చేసుకోవాలని.. ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్ట ం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవ వల్ల దివ్యాంగులు ఇతరులపై తమ పనులను తామే చేసుకునే అవకాశం కలుగుతుందని స్థానిక నాయకులు కొనియాడారు.

# మేడారం భక్తులకు సౌకర్యాలు అక్కడ 50 పడకల సూపర్ స్పెషాలిటీ

మేడారం: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రాష్ట్ర ప్రభుత్వం సర్వసిద్ధమైంది. జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తుల ఆరోగ్య రక్షణే అత్యంత ప్రాధాన్యతగా వైద్య ఆరోగ్య శాఖ భారీ కార్యచ రణను రూపొందించింది. ప్రధాన జాతర వేదిక సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలోనే తాత్కాలికంగా 50 పడకల సూప ర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం విశేషం. దీనికి అదన ంగా మరో 30 కీలక ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ క్యాం పులు అందుబాటులోకి తెచ్చింది. భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా ఉండేందుకు రికార్డు స్థాయిలో 5,192 మంది వైద్య, పారా మెడికల్ సిబ్బందిని ప్రభుత్వం విధుల్లోకి దించిం ది.ఈ బృహత్తర బాధ్యతలో 649 మంది వైద్యాధికారులు, 154 మంది ఆయుష్ డాక్టర్లు, 673 మంది నర్సింగ్ అధి ్కారు లు, సుమారు 1,905 మంది ఆశావర్కర్లు 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో



సేవలందించనున్నారు. జాతర సమయంలో భక్తులు విడిచిపెట్టే వ్యర్థాలు, ప్లాస్టిక్ వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున జాతర ముగిసిన తర్వాత కూడా స్థానిక గిరిజనుల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా 10 మెడికల్ క్యాంపులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ములుగు, ఏటూరునాగారం వంటి సమీప ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల ను కూడా పూర్తిస్థాయిలో పటిష్ఠపరిచారు.మరోవైపు భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే జంపన్న వాగు వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోయే ఘటన లను సింగరేణి రెస్క్యూ టీమ్ సభ్యులను నియమించారు. వీరం దరికీ ఆధునిక లైఫ్ జాకెట్లు, సెర్చ్ లైట్లు, ప్రాణరక్షణ పరికరా లను అందజేశారు. ముఖ్యంగా మత్స్యశాఖ నుంచి 210 మంది స్విమ్మర్లు వాగు పొడవునా పహారా కాస్తుంటారు. అగ్నిప్రమాదాలను నివారించేందుకు అగ్నిమాపక శాఖ కూడా భారీగా మోహరించింది. 15 ఫైర్ బ్రిగేడ్స్, 12 మిస్ట్ బుల్లెట్స్, 268 మంది సిబ్బంది జాతర ప్రాంగణంలో నిరంతరం నిఘా ఉంచను న్నారు. స్వచ్ఛమైన మంచినీటి సరఫరా, నిరంతర పారిశుధ్య పనులు, గాలి, నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ భక్తులకు భరోసా కల్పిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తా

సిద్దిపేట, జనవరి 26 : కేసీఆర్ సీఎం అయ్యాక బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు సిద్దిపేట రూరల్ మండలం చింతమడక బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణి కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కేసీఆర్ సీఎం కాకముందు రాష్ట్రంలో 16 మాత్రమే బీసీ గురుకులాలు ఉండేవి.. కేసీఆర్ వచ్చాక వాటిని 350కు పెంచారని అన్నారు. బాలికలకు 50శాతం బీసీ గురుకులాలు ప్రారంభం చేసింది కేసీఆర్.. అన్ని బీసీ గురుకులాలను ఇంటర్మీడియట్?కు అప్ గ్రేడ్ చేశారని చెప్పారు. కేసీఆర్ 35 బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తెచ్చారని వెల్లడించారు.బాగా చదవండి మంచి ఉత్తీర్ణత సాధించండి. బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తానని విద్యార్థులకు హరీశ్? రావు హామీనిచ్చారు. జహీరాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్? స్కూల్?లో చదివిన 11 మంది విద్యార్థులు మెడిసిన్ సీట్లు సాధించారు. బైపిసీ విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే మీ ఫిజులు నేను చెల్లిస్తా. సీటు మీది... ఫీజు నాది. వచ్చే ఏడాదిలో సిద్దిపేట మెడికల్ కాలేజీ సీట్లను 280 మెడికల్ సీట్లకు పెంచుతామన్నారు.

# తెలంగాణ పోలీసులకు పతకాల పంట సైబరాబాద్ హెడ్ కానిస్టేబుల్‌కు 'శౌర్య పతకం

హైదరాబాద్ : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక పోలీస్ పతకాల్లో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకతను చాటుకుంది. ఆదివారం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ విడుదల చేసిన జాబితాలో తెలంగాణకు మొత్తం 23 పతకాలు దక్కాయి. విధి నిర్వహణలో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శి ంచిన వారికి అందించే 'శౌర్య పతకం' ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుండి ఒక్కరికే దక్కింది. సైబరాబాద్ కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబులగా విధులు నిర్వహిస్తున్న మర్రి వెంకట్‌రెడ్డి తన ప్రాణాలకు తెగించి చూపిన సాహసానికి గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది.పోలీస్



విభాగంలో అత్యున్నతమైన రాష్ట్ర పతి విశిష్ట సేవా పతకాలను ఇద్దరు అధికారులకు వరించాయి. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అదనపు ఎస్పీ మంద జీఎస్ ప్రకా రావు, సీఐ విభాగం ఎస్సై అను దామోదర్ రెడ్డి ఈ గౌరవాన్ని పొందారు. వీరితో పాటు వివిధ విభాగాల్లో నిరుపమాన సేవలు అందించిన మరో 12 మంది పోలీసు అధికారులకు ఉత్తమ సేవా పతకాలు దక్కాయి. ఇందులో ఐజీ స్థాయి అధికారి నుంచి కానిస్టేబుల్ వరకు అందరికీ ప్రాతినిధ్యం లభించడం విశేషం. ఇవలం పోలీస్ అగ్నిమాపక శాఖ, క్రమశిక్షణకు మారుపేరైన జైళ్ల శాఖ, క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే హోంగార్డులకు కూడా గుర్తింపు లభించింది.

# అనకాపల్లి ఉపమాక ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం



**అనకాపల్లి జిల్లా, జనవరి 26 :** జిల్లాలోని ఉపమాక ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం ఉపమాక ఆలయాన్ని సందర్శించిన ఆమె.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో మంత్రికి అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనమిచ్చారు. స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు.స్వామివారి వార్షిక కల్యాణ నేపథ్యంలో.. ఆలయ వద్ద అధికారులతో హోంమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలిచ్చిన ఆమె.. వారంతా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఫిబ్రవరి 27న ఉపమాక వేంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఆలయానికి రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. స్వామివారి వార్షిక కల్యాణం కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అనిత పేర్కొన్నారు.

# బండ్ల గణేశ్‌ను ఫోన్‌లో పరామర్శించిన మంత్రి నారా లోకేశ్



**అమరావతి, జనవరి 26:** సినీ నిర్మాత బండ్ల గణేశ్‌తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో ఆయన కాలినొప్పితో బాధపడుతున్నారు. విషయం తెలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్ బండ్ల గణేశ్‌ను ఫోన్‌లో పరామర్శించారు. పాదయాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాలినొప్పి నుంచి త్వరగా కోలుకుని, మొక్కు చెల్లించుకోవాలని ఆకాంక్షించారు. గతంలో టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో అరెస్టైన సమయంలో తాను తిరుమల వేంకన్నకు మొక్కుకున్నానని బండ్ల గణేశ్ చెప్పిన విషయం తెలిసిందే. జైలు నుంచి చంద్రబాబు విడుదలై ఎన్నికల్లో గెలిచి మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. ఈ క్రమంలో బండ్ల గణేశ్ తన మొక్కును తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు.'సంకల్ప యాత్ర' పేరుతో బండ్ల గణేశ్ ఈ పాదయాత్రను చేపట్టారు. జనవరి 19న షాద్?నగర్?లోని తన నివాసం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఇది రాజకీయాలకు సంబంధం లేదని, కేవలం చంద్రబాబు పట్ల తన అభిమానం, భక్తి కారణంగానే చేస్తున్నానని బండ్ల స్పష్టం చేశారు.

# తిరుమలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**తిరుమల :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ( సోమవారం తిరుమలలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యులు సదాశివరావు, నరేష్ కుమార్, శాంతారామ్, పనబాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.తిరుమలలోని గోకులం అతిథి గృహంలో సోమవారం ఉదయం టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలో వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తూ, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని తెలిపారు.టీటీడీ కూడా ఒక పురాతన, మహత్తర ధార్మిక సంస్థగా కాలానుగుణంగా తన వ్యవస్థలను పునఃపరిశీలిస్తూ, భక్తుల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు చేపడుతోందని చెప్పారు. ఒకటిన్నర సంవత్సరాల్లో టీటీడీలో అన్నప్రసాద విభాగం పాలసీలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. కాటేజ్ డొనేషన్ స్కీమ్ లో సమగ్ర పాలసీ తీసుకురావడానికి విశేష కృషి చేశామని తెలిపారు.

# 10 రోజుల తర్వాత యజమాని చెంతకు చేరిన మాట్లాడే చిలుక

**అమరావతి, జనవరి 26:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి పండుగ రోజున ఎగిరిపోయిన ఓ ఖరీదైన చిలుక ఎట్టకేలకు దొరికింది. ఓ యువకుడి పుణ్యమా అని 10 రోజుల తర్వాత యజమాని దొరబాబు చెంతకు చేరింది. దీంతో దొరబాబు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కాట్రేనికోనలోని కొత్తపాలేనికి చెందిన బండారు దొరబాబు అనే యువకుడు మూడేళ్ల క్రితం రూ.80 వేలు పెట్టి హైదరాబాద్?లో ఓ మాట్లాడే చిలుకను కొన్నాడు. దానికి 'చార్లీ' అని పేరు పెట్టి అల్లారుముద్దుగా చూసుకుంటున్నాడు. సంక్రాంతి రోజున ఆ చిలుక పంజరం నుంచి బయటకు వెళ్లిపోయింది. మళ్లీ తిరిగి రాలేదు.దీంతో దొరబాబు దాని కోసం చుట్టు పక్కల గ్రామాల్లో చాలా వెతికాడు. అయినా లాభం లేకుండా పోయింది. చిలుక మిస్ అయిన సంఘటన గురించి మీడియాతో పాటు సోషల్ మీడియాలోనూ కథనాలు వచ్చాయి. దీంతో అయినవిల్లి మండలంలోని మాగంలో ఓ వ్యక్తి దగ్గర చిలుక ఉన్నట్లు ఓ యువకుడు గుర్తించాడు. వెంటనే ఆ చిలుకను స్వాధీనం చేసుకుని దొరబాబుకు విషయం తెలియజేశాడు. సమాచారం అందిన వెంటనే దొరబాబు మాగానికి వెళ్లి తన ప్రియమైన చిలుకను ఇంటికి తీసుకువచ్చేశాడు. అనంతరం.. తన చార్లీ దొరకటంపై తన సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో రిలీజ్ చేశాడు.

# టీడీపీ సంస్థాగత నిర్మాణంపై హైకమాండ్ స్పెషల్ ఫోకస్



అమరావతి, జనవరి 26 : ఏపీ రాజకీయాల్లో అధికార తెలుగుదేశం పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తోంది. జిల్లా కమిటీల నియామకం పూర్తి కావడంతో, రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు ముమ్మరం చేసింది (జనవరి 27) మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాల నేతలతో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ భారీ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నాయకత్వ పటిష్టత, రాబోయే సవాళ్లు, పార్టీ బలోపేతమే ఈ సమావేశం ప్రధాన అజెండాగా తెలుస్తోంది. ఈ కార్యక్రమం టీడీపీ భవిష్యత్ వ్యూహాలకు దిశానిర్దేశం చేయనుంది. 2024 ఎన్నికల విజయం తర్వాత, ప్రభుత్వ పాలనతో పాటు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు చంద్రబాబు, నారా లోకేశ్ కసరత్తు చేస్తున్నారు.జిల్లా కమిటీల భర్తీ పూర్తి.టీడీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే క్రమంలో హైకమాండ్ ఇటీవలే అన్ని జిల్లాలకు సంబంధించి నూతన కమిటీలను ప్రకటించిన విషయం తెలిసిందే. సామాజిక సమీకరణలు, సీనియారిటీ, యువతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ ఎంపిక జరిగింది. ముఖ్యంగా యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలకు గుర్తింపునిస్తూ ఈ పదవులను కేటాయించారు.రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు..జిల్లా కమిటీల ప్రక్రియ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర కమిటీ వైపు మళ్లింది. రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే అంశంపై చంద్రబాబు, లోకేశ్ సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. కొత్త రక్తంతో పాటూ అనుభవం ఉన్న నేతలకు రాష్ట్ర కమిటీలో పెద్ద పీట వేయనున్నట్లు సమాచారం.వర్క్‌షాప్.టీడీపీ చరిత్రలో జిల్లా కార్యవర్గాలకు నిర్వహించే ఈ వర్‌షాప్ అత్యంత కీలకంగా మారింది. ఈ వర్క్‌కి చంద్రబాబు, లోకేశ్, 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కీలక నేతలకు ఇప్పటికే అధికారిక ఆహ్వానాలు అందాయి. ఈ వర్క్‌షాప్‌లో అధినేత కేడర్‌కు పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎలా అభివృద్ధి చేయాలి... ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి.. అనే అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నారు. కేవలం అధికారంలో ఉన్నామనే ధీమాతో కాకుండా, క్షేత్రస్థాయి లో పార్టీ ఓటు బ్యాంకును మరింత స్థిరపరుచుకోవడంపై చంద్రబాబు.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం ఎలా ఉండాలి.. కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎలా తీసుకెళ్లాలి.. అనే అంశాలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు.నారా లోకేశ్ ఫుల్ డే షెడ్యూల్.మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నారా లోకేశ్ అమరావతిలోని టీడీపీ కార్యాలయంలోనే శ్రేణులకు అందుబాటులో ఉండనున్నారు. ఆయా జిల్లాల నేతలతో యువనేత వ్యక్తిగతంగా మాట్లాడే అవకాశం ఉంది. పార్టీ యువతకు దిశానిర్దేశం చేయడంలో లోకేశ్ పాత్ర పోషించనున్నారు.

# రాజ్యాంగ విలువలు కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం




**అమరావతి, జనవరి 26:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా .. రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'దేశభక్తి స్ఫూర్తి, జాతీయ గర్వంతో నిండిన గణతంత్ర దినోత్సవం మన అద్భుతమైన చరిత్రను గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను, న్యాయం, స్వేచ్ఛను అందించింది. సోదర భావంతో ఐక్యతను చాటుదాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పాటుపడదాం' అని పేర్కొన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ఎల్లప్పుడూ మనల్ని నడిపిస్తాయన్నారు. స్వేచ్ఛను ఆస్వాదిద్దామని.. కానీ దాని కోసం చేసిన త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దని ఆయన సూచించారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని, నవ భారతావనిలో భాగస్వామ్యం కావాలని మంత్రి దుర్గేశ్ పిలుపుని చ్చారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. 'మన దేశం మన గర్వం. భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను కాపాడుతూ, గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా మెలగాలి. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. శాంతి, సౌభాగ్యాల భారతావని కోసం మనమంతా పునరంకితమవుదాం. గణతంత్ర భారతాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేద్దాం' అని మంత్రి పిలుపునిచ్చారు.

# అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు జాతీయ పతాకావిష్కరణ చేసిన గవర్నర్ నజీర్



**అమరావతి, జనవరి 26:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాది, కారులు కూడా హాజరయ్యారు. హైకోర్టుకు సమీపంలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా, పరేడ్?లో పాల్గొన్న 11 దళాల నుండి గవర్నర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాష్ట్రం సాధించిన ప్రగతిని, అభివృద్ధిని ప్రతిబింబించేలా 22 శకటాలను ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించడానికి రాజధాని ప్రాంతానికి చెందిన రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అమరావతిలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాలను రూపొందించారు. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్?డీఏ వంటి వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఈ శకటాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ వేడుకలకు అమరావతి ప్రాంత రైతులు, స్థానికులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర నిర్వహించారు.' సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన ఈ శుభ దినోత్సవాన దేశ ప్రజలు అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మనల్ని మనం పాలించుకునేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును ఘనంగా జరుపుకుందాం. డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ మనకు ఇచ్చిన రాజ్యాంగం... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పునాదులు వేసింది. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని కోరుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

# 2047 లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది గవర్నర్ అబ్దుల్ నజీర్



**అమరావతి, జనవరి 26:**

స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు.దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు.ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు.పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు.నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను . గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిం దన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే -- ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధ రించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# తలపాగా ధరించి చౌర్ సాహిబ్' సేవలో పాల్గొన్న పవన్



**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలోని నాందేడ్‌లో పర్యటించారు. సిక్కుల తొమ్మిదవ గురువు శ్రీ గురు తేగ్ బహదూర్ జీ 350వ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'హింద్ దీ చాదర్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ పర్యటన ఆధ్యాత్మికంగానే కాకుండా రాజకీయంగా కూడా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఆదివారం ఉదయం హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో నాందేడ్ చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు అక్కడి నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా సిక్కుల పవిత్ర పుణ్యక్షేత్రమైన తఖత్ సచ్?ఖండ్ శ్రీ హజూర్ సాహిబ్ గురుద్వారాను సందర్శించారు. అక్కడ సిక్కు సంప్రదాయం ప్రకారం తలపాగా (దస్తార్) ధరించి, దర్బార్ సాహిబ్‌లో దైవదర్శనం చేసుకున్నారు.గురుద్వారాలో పవన్ కళ్యాణ్ అత్యంత భక్తిశ్రద్ధలతో 'చౌర్ సాహిబ్' సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు (అర్దాస్) నిర్వహించారు. ధర్మ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన గురు తేగ్ బహదూర్ త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. గురుద్వారా కమిటీ సభ్యులు పవన్ కళ్యాణ్‌ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ పర్యటన నాందేడ్‌లోని తెలుగు వారితో పాటు సిక్కు సామాజిక వర్గంలో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపింది.దర్శనం తర్వాత పవన్ కళ్యాణ్ మోదీ మైదాన్‌లో ఏర్పాటు చేసిన 'హింద్ దీ చాదర్' బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ భారీ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేశారు. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరైన ఈ సభలో అమిత్ షాతో కలిసి పవన్ వేదికను పంచుకున్నారు. 2026 గణతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందు జరిగిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను చాటిచెప్పింది. గురువుల త్యాగనిరతిని కొనియాడుతూ సాగిన ఈ సభ విజయవంతంగా ముగిసింది.

# 355 రోజుల పాటు దాచుకున్న కసినంతా కక్కేశాడు




దాదాపు 355 రోజుల తర్వాత టీమిండియా జెర్సీ ధరించిన బిష్ణోయ్, తనపై ఉన్న అంచనాలను ఏమాత్రం వమ్ము చేయలేదు. 4 ఓవర్ల కోటాలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కివీస్ జట్టులో డేంజర్ బ్యాటర్లుగా పేరున్న గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్‌లను అవుట్ చేసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. అతని కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ చూస్తుంటే, అతను ఎక్కడా ఫామ్ కోల్పోయినట్లు కనిపించలేదు.మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. "రవి బిష్ణోయ్?కు తన బలాలు ఏంటో బాగా తెలుసు. ఏ సమయంలో ఏ బంతి వేయాలి, బ్యాటర్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో అతను ముందే పసిగడతాడు. జట్టు ఒత్తిడిలో ఉన్నప్పుడు తన అద్భుత ప్రదర్శనతో ఆ ఒత్తిడిని దూరం చేస్తాడు. అటువంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మాకు దక్కిన గౌరవం" అని సూర్య పేర్కొన్నాడు. బిష్ణోయ్ వికెట్ల మధ్య స్పీడు, గూగ్లీలు వేయడంలో ఉన్న నైపుణ్యం టీమిండియా బౌలింగ్‌కు కొత్త శక్తిని ఇచ్చాయి.అయితే జట్టుకు దూరంగా ఉన్న ఆ 355 రోజులు బిష్ణోయ్ ఏం చేశాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై రవి మాట్లాడుతూ.. "జట్టుకు దూరమైనా క్రికెట్‌కు మాత్రం దూరం కాలేదు. నా సొంత ఊరు జోధ్‌పూర్‌లో నా కోచ్‌తో కలిసి ప్రతిరోజూ నెట్స్?లో తీవ్రంగా శ్రమించాను. నా బౌలింగ్‌లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నాను. విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ, రంజీ ట్రోఫీలో మ్యాచ్?లు ఆడటం వల్ల నాకు మ్యాచ్ ప్రాక్టీస్ లభించింది. దేశవాళీ క్రికెట్?లో రాణించడం వల్లే ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేయగలిగాను" అని తన కష్టాన్ని వివరించాడు.రవి బిష్ణోయ్ రీఎంట్రీ టీమిండియాకు రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఒక గొప్ప సంకేతం. కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్ వంటి క్వాలిటీ స్పిన్నర్లు అందుబాటులో ఉండటం భారత్‌కు పెద్ద బలం. గౌహతి విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే దూకుడును ప్రదర్శించాలని భావిస్తోంది. బిష్ణోయ్ లాంటి ఆటగాళ్లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటే భారత్ బౌలింగ్ విభాగం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు.

## దీంట్లో ఐరన్ పెట్టవా బ్రో



గౌహతిలోని బర్సాపరా స్టేడియం సాక్షిగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్‌తో చేసిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. అతను కొడుతున్న బాదుడు చూసి, అసలు ఆ బ్యాట్ కర్రతో చేసిందా లేక ఐరన్‌తో చేసిందా అన్న అనుమానం ప్రత్యర్థి ఆటగాళ్లకు కలిగింది. అందుకే మ్యాచ్ ముగిసిన తర్వాత కివీస్ ఆటగాళ్లు స్వయంగా అభిషేక్ బ్యాట్‌ను చెక్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ మరోసారి తన విశ్వరూపం చూపించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ చేసిన బ్యాటింగ్ విన్యాసాలు చూస్తుంటే.. స్టేడియంలో ఏదో సునామీ వచ్చిందా అన్నట్లు అనిపించింది. కేవలం 20 బంతుల్లోనే 68 పరుగులు బాదిన అతను, 340 స్ట్రైక్ రేట్‌తో కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఇందులో 7 ఫోర్లు, 5 భారీ సిక్సర్లు ఉన్నాయి. కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్, భారత్ తరపున టీ20ల్లో రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు.అభిషేక్ శర్మ కొట్టిన ప్రతి షాట్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండటంతో కివీస్ ఆటగాళ్లు ఆశ్చర్యపోయారు. బంతి బ్యాట్‌కు తగిలితే చాలు నేరుగా బౌండరీ అవతలే పడింది. మ్యాచ్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్ ఆటగాళ్లు డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ నేరుగా అభిషేక్ దగ్గరకు వెళ్లి అతని బ్యాట్?ను పరీక్షించారు. ఆ బ్యాట్ బరువు ఎంత ఉందిఅది అంత పవర్?ఫుల్ ఎలా ఉంది అని వారు ఆశ్చర్యంగా చూడటం కెమెరాలకు చిక్కింది. అభిషేక్ తన బ్యాట్‌ను వారికి చూపిస్తూ నవ్వుతూ సరదాగా ముచ్చటించాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.అసలు మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), రవి బిష్ణోయ్, హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి కివీస్?ను కట్టడి చేశారు. 155 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు తొలి బంతికే సంజూ శాంసన్ వికెట్ కోల్పోయి షాక్ తగిలినా, అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆ కష్టాన్ని మర్చిపోయేలా చేశారు.సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా, భారత్ కేవలం 10 ఓవర్లలోనే 158 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. అంటే ఇంకా సగం ఓవర్లు మిగిలి ఉండగానే టీమిండియా ఘనవిజయం సాధించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అభిషేక్ శర్మ చూపించిన ఈ అరాచకానికి కివీస్ బౌలర్లు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఈ విజయంతో భారత జట్టు తన ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పింది.

## టీమ్ రెడీ..క్రికెట్ కిట్లు రెడీ కానీ బోర్డర్ దాటడానికి పీఎం పర్మిషన్ కావాలట



ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆదివారం (జనవరి 25) లాహోర్?లో పాక్ జట్టును ప్రకటించిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, జట్టును ఎంపిక చేసినప్పటికీ టోర్నీలో పాల్గొంటామో లేదో ఇప్పుడే చెప్పలేమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తుది నిర్ణయం పాక్ ప్రభుత్వం, ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.టీ20 ప్రపంచకప్ 2026 కోసం పాకిస్థాన్ తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించినప్పటికీ, టోర్నీలో పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్?లో ఆడలేమని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తప్పుకోవడంతో, ఐసీసీ ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్?ను చేర్చింది. ఈ విషయంలో బాంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, ఐసీసీ తీరును తప్పుబట్టారు. "ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు అందాలి. ప్రభుత్వం వెళ్లొద్దు అంటే మేము వెళ్లము. ఐసీసీ తన ద్వంద్వ నీతిని వీడాలి" అని నఖ్వీ ఆటగాళ్లతో జరిగిన సమావేశంలో ఘాటుగా వ్యాఖ్యానించారు.ఇక జట్టు విషయానికి వస్తే.. ఈ మెగా టోర్నీకి సల్మాన్ అలీ ఆఘాను కెప్టెన్?గా నియమించారు. మాజీ కెప్టెన్ బాబార్ ఆజమ్ జట్టులోకి తిరిగి రాగా, స్టార్ పేసర్ హారీస్ రవూఫ్?పై వేటు పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీలంకలోని స్పిన్ పరిస్థితులకు అనుగుణంగా జట్టును ఎంపిక చేశామని, అందుకే రవూఫ్ స్థానంలో అదనపు స్పిన్నర్లను తీసుకున్నామని సెలెక్టర్ ఆకిబ్ జావేద్ వివరించారు. మరోవైపు స్టార్ పేసర్లు షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.పాకిస్థాన్ తన గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ శ్రీలంకలోని కొలంబోలో ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న చిరకాల ప్రత్యర్థి భారత్?తో పాక్ తలపడాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ మొండిగా వ్యవహరించిందని, ఒకే దేశం (భారత్) ఆధిపత్యం నడుస్తోందని నఖ్వీ ఆరోపించారు. ప్రస్తుతానికి జట్టును ప్రకటించినా, ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాతే పాక్ జట్టు భవిష్యత్తుపై స్పష్టత రానుంది. ఒకవేళ పాక్ తప్పుకుంటే ప్రపంచకప్ క్రేజ్ భారీగా తగ్గే అవకాశం ఉందిపాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ జట్టు: సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబార్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహమ్మద్ నఫీ (కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (కీపర్), సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (కీపర్), ఉస్మాన్ తారిక్.

# సంచలన నిర్ణయం టీసీఎల్ చేతికి సోనీ టీవీలు




వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటర్టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎజా ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనికి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు 'సోనీ', 'బ్రావియా' బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. కానీ వాటి ప్రధాన ప్రదర్శన సాంకేతికతను ఇప్పుడు ఎజా అందిస్తుంది.శీతాకాలంలో వేడినీటితో స్నానం చేస్తే ఎముకలు బలహీనపడతాయా?ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత సవాళ్లను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, జజూా కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు.ఈ వ్యూహాత్మక ఒప్పందంలో ఎజా ఈ జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా ఎజా ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. కొనసాగనున్న బ్రాండ్లుటీసీఎల్, సోనీ కలిసి జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముడవుతున్న సోనీ, టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్‌అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ శుభవార్త




ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సారి బడ్జెట్?లో ఏమేమీ ఉంటాయనే దానిపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ట్యాక్స్ మినహాయింపుల్లో సామాన్య, మధ్యతరగతికి ఉపయోగపడేలా ఏం ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇక పెన్షనర్లకు సంబంధించి ఎలా నిర్ణయాలు ఉంటాయనే ది చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు బడ్జెట్?లో కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని తెలుస్తోంది. అదేంటంటే.. రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెన్షన్ కనీస పరిమితిని పెంచనుందని సమాచారం. బడ్జెట్?లో ఈ ప్రకటన ఉండవచ్చని చెబుతున్నారు.పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా రూ.వెయ్యి వరకు కనీస పెన్షన్ పొందే సౌకర్యం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఈ పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి మార్పులు లేదు. ద్రవ్యోల్బణం, దేశంలోని ఆర్థిక పరిస్థితులను బట్టి ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఈపీఎఫ్‌వో పెన్షన్ లిమిట్‌ను పెంచాలని ఎప్పటినుంచో ఉద్యోగ సంఘాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రూ.వెయ్యి కనీస పెన్షన్ ఎందుకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఉద్యోగి సంఘాలు ఎప్పటినుంచో దీనిని పెంచాలని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. జనవరి 6వ తేదీన కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రితో భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులు సమావేశమయ్యారు. ఈపీఎఫ్?వో సభ్యులకు రిటైర్మెంట్ తర్వాత వచ్చే కనీస పెన్షన్‌ను పెంచాలని ప్రతిపాదన పెట్టారు. ఇతర ఉద్యోగి సంస్థ కూడా కనీస పెన్షన్‌ను రూ.7 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశాయి.సుప్రీంకోర్టులో కేసుఇప్పటికే ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్‌ను 11 ఏళ్లుగా పెంచకపోవడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. పెన్షన్ పెంపుపై కేంద్రం తన నిర్ణయం తెలిపాలని ఇటీవల సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుపై బడ్జెట్?లో నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై బడ్జెట్‌లో ప్రకటన ఉండొచ్చని చెబుతున్నారు. ఫెసిలిటేషన్ అసిస్టెంట్ల నియామకం ఈపీఎఫ్‌లో అనేక మార్పులు చేస్తున్న కేంద్రం... త్వరలో ఫెసిలిషన్ అసిస్టెంట్లను నియమించేందుకు సిద్ధమవుతోంది. వీళు నాయమాత్రమే రుసుములు తీసుకుని పెన్షన్‌దారులకు సహాయం అందిస్తారు. సీనియర్ సిటిజన్లు పదే పదే కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా వీళ్లు సహాయం అందిస్తారు. ఇలా బడ్జెట్‌లో ఈపీఎఎవో ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చే పలు ప్రకటనలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి బడ్జెట్‌లో కోట్ల మంది ఈపీఎఫ్ ఖాతాదారులకు ఊరటనిచ్చే ప్రకటనలు ఏవేం ఉంటాయనేది చూడాలి.

# రోజుకు కేవలం రూ.45లతో పొదుపుతో రూ.25 లక్షలు మీ సొంతం!




కష్టపడి సంపాదించిన డబ్బును సరైన చోట పెట్టుబడి పెడితే మంచి రాబడి అందుకోవచ్చు. అంతే కాకుండా మన పెట్టుబడికి ప్రభుత్వ గ్యారెంటీ కూడా ఉంటే ఇంకేం కావాలి. అలాంటి సూపర్ స్కీమ్?గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ా×జ) దేశంలో అత్యంత విశ్వసనీయ సంస్థగా నిలిచింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక ఎంపికలలో ా×జ జీవన్ ఆనంద్ (ప్లాన్ నం.915) పాలసీ తక్కువ ప్రీమియంతో పొదుపు, రక్షణ ప్రయోజనాన్ని కోరుకునే వారికి బెస్ట్ ఆప్షన్.జీవన్ ఆనంద్ పాలసీ లెక్కలు సామాన్యుల బడ్జెట్?ను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఉదాహరణకు మీరు 35 సంవత్సరాల వయస్సు గలవారైతే రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, 35 సంవత్సరాల కాలానికి మీ వార్షిక ప్రీమియం సుమారు రూ.16,300 ఉంటుంది. మీరు ఈ మొత్తాన్ని నెలవారీగా లెక్కిస్తే, అది దాదాపు రూ.1,400 అవుతుంది. విషయాలను మరింత సరళీకరించడానికి మీరు రోజుకు రూ.45 నుండి రూ.46 వరకు మాత్రమే ఆదా చేయాలి. ఈ చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో పొదుపు చేయడం వల్ల పరిపక్వత సమయంలో గణనీయమైన మొత్తం లభిస్తుంది. ప్రస్తుత బోనస్ రేట్ల ఆధారంగా, పాలసీ పరిపక్వత సమయంలో మీరు దాదాపు రూ.25 లక్షల మొత్తాన్ని అందుకుంటారు.ఈ పాలసీ అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని ఇతర ప్లాన్?ల నుండి ప్రత్యేకంగా ఉంచుతుంది. సాధారణంగా బీమా పాలసీలు వ్యవధి ముగిసిన తర్వాత చెల్లింపు అందిన తర్వాత గడువు ముగిసిపోతాయి. అయితే జీవన్ ఆనంద్ విషయంలో అలా కాదు. రూ.25 లక్షల మెచ్యూరిటీ మొత్తాన్ని చేరుకున్న తర్వాత కూడా మీ బీమా కవర్ గడువు ముగియదు. పాలసీదారు జీవితాంతం రూ.5 లక్షల రిస్క్ కవర్ కొనసాగుతుంది. అంటే మెచ్యూరిటీ మొత్తాన్ని అందుకున్న సంవత్సరాల తర్వాత, పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి లేదా నామినీకి రూ.5 లక్షల ప్రత్యేక మొత్తాన్ని ఇస్తారు. ఈ పాలసీ రాబడి, రక్షణను అందించడమే కాకుండా పన్ను ప్రణాళికలో కూడా మీకు సహాయపడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలు సెక్షన్ 80జ కింద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

మంగళవారం, జనవరి 27, 2026

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్ జూన్ 25న విడుదల చేసేలా ప్లాన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది. తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో అనిల్ కపూర్ కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.

--------

# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.






# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా : రష్మిక

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం.

# 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్

?

టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'. విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.




# మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ నివాసాలకు స్వయంగా వెళ్లి సన్మానించిన చిరంజీవి



ప్రముఖ సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లు పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒకే ఏడాది ఇద్దరు తెలుగు సినీ నటులకు పద్మశ్రీలు రావడం పట్ల సర్వత్ర సంతోషం వ్యక్తమవుతోంది. ఈ గౌరవం తెలుగు సినీ పరిశ్రమకు, సాంస్కృతిక రంగానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ఆనందాన్ని మెగాస్టార్ చిరంజీవి మరింత ప్రత్యేకంగా మార్చారు. ఆయన స్వయంగా మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ నివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధం, పరస్పర గౌరవం ఈ సందర్భంలో ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఇది నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అన్నారు. "పద్మ పురస్కారాలకు ఎంపికైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు... ఇది మన తెలుగు సినిమాకు గర్వకారణం" అని ఆయన పోస్ట్ చేశారు.



# ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నా: హీరోయిన్ ఈషా రెబ్బా

టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బా, దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ మధ్య ప్రేమ, పెళ్లి రూమర్స్ గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. వీరిద్దరు డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో, మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత దీపావళి పండుగా సందర్భంగా వీరు ఫ్రెండ్స్‌తో కలిసి సెలబ్రేట్ చేసుకున్న ఫొటోలు వైరల్ కావడంతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో, ఈషా తనపై వస్తున్న వార్తలపై స్పందించింది.

ఈషా హీరోయిన్‌గా, తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన కొత్త చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈ నెల 30న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ సందర్భంగా ఈషా మాట్లాడుతూ, ఈ రూమర్స్ పై స్పందించింది. "జరుగుతున్న ప్రచారం నిజం కాదు" అని ఆమె స్పష్టం చేసింది. తన తండ్రి కూడా ఈ వార్తలు చూసి "పెళ్లెప్పుడు?" అని అడిగారని చెప్పింది. అయితే, తాను ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నానని తెలిపింది. కానీ, అది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని చెప్పింది. అయితే, ఆ వ్యక్తి తరుణ్ భాస్కరా? కాదా? అన్నది మాత్రం స్పష్టం చేయలేదు.

# బాలీవుడ్ తన ఆత్మను కోల్పోయింది

### : ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు



దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు అన్ని భాషల్లో విభిన్నమైన పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న నటుడు ప్రకాశ్ రాజ్. కేవలం నటుడిగానే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను నిస్సంకోచంగా వెల్లడించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా హిందీ చిత్ర పరిశ్రమపై (బాలీవుడ్) ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి.

కేరళలోని కోజికోడ్‌లో నిర్వహించిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్లో పాల్గొన్న ప్రకాశ్ రాజ్... బాలీవుడ్ ప్రస్తుతం తన అసలైన మూలాలను కోల్పోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పైకి చూడటానికి హిందీ సినిమాలు చాలా రంగులమయంగా, భారీ సెట్లు, గ్లామర్‌తో కనిపిస్తున్నాయని, కానీ లోపల మాత్రం వాటికి ఆత్మ లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ సినిమాలను ఆయన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలోని ప్లాస్టిక్ విగ్రహాలతో పోల్చడం విశేషం. చూడటానికి ఆకర్షణీయంగా ఉన్నా, వాటిలో జీవం ఉండదని చెప్పారు. మల్టీప్లెక్స్ సంస్కృతి పెరిగిన తర్వాత హిందీ సినిమా పరిశ్రమ కథలు, భావోద్వేగాలను పక్కన పెట్టి కేవలం లగ్జరీ లుక్స్, భారీ బడ్జెట్లు, మార్కెటింగ్, డబ్బు చుట్టూనే తిరుగుతోందని ఆయన విమర్శించారు. అదే సమయంలో దక్షిణాది సినిమా పరిశ్రమను ప్రకాశ్ రాజ్ ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యంగా తమిళ, మలయాళ సినిమాలు మట్టి వాసన కలిగిన కథలను, సామాన్యుల జీవితాలను, అట్టడుగు వర్గాల సమస్యలను ఎంతో సహజంగా తెరపై చూపిస్తున్నాయని కొనియాడారు. దళితుల వేదన, సామాజిక అసమానతలు వంటి అంశాలను నిజాయతీగా చెప్పే ప్రయత్నం అక్కడి దర్శకులు చేస్తున్నారని చెప్పారు.